

పులిచింతల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 42.2760 టీఎంసీలు ఉండగా ప్రాజెక్టు దిగువకు 4,200 క్యూసెక్కులు వదులుతున్నారు.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్: కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 2,519 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాలువకు 1,410 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు.

కరోనా జీరో



గుంటూరు మెడికల్: జిల్లా వ్యాప్తంగా శనివారం కరోనా పాజిటివ్ కేసు ఒక్కటి కూడా నమోదు లేదు. జిల్లాలో ఎక్కడా కరోనా మరణాలు సంభవించలేదు.

న్యూస్‌రీల్

రేపటి 'స్పందన' రద్దు

నరసరావుపేట: కలెక్టరేట్‌లో ఈ నెల 30వ తేదీ నిర్వహించాల్సిన స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా డీఆర్వో డి.వినాయకం శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. వినుకొండలో వైఎస్సార్ చేదోడు కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాకను పురస్కరించుకొని కలెక్టర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

108లో ఈఎంటీ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

నరసరావుపేటటౌన్: 108 వాహనాల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటీ) ఉద్యోగాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పల్నాడు జిల్లా 108 మేనేజర్ రాకేష్ శనివారం తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తుతో పాటు విద్యార్హత ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. ఈ నెల 31, ఫిబ్రవరి 1వ తేదీలో కడప నగరంలో నిహార్ స్కిల్ సెంటర్‌లో ఇంటర్వ్యూలు జరుగుతాయని పేర్కొన్నారు. బీఎస్సీ లైఫ్ సైన్స్, ఎంఎల్‌టీ, జీఎన్ఎం విద్యార్హత ఉన్న అభ్యర్థులు అర్హులని తెలిపారు. పల్నాడు జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఖాళీగా ఉన్న ఈఎంటీ పోస్టులకు రెండు రోజులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. పూర్తి వివరాలకు 79012 43559, 79012 42018 నంబర్లను సంప్రదించాలని కోరారు.

లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి



నరసరావుపేట టౌన్: జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలని 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఓ.వెంకట నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం కోర్టు ప్రాంగణంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 11వ తేదీ జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదాలత్‌లో రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులతో పాటు సివిల్ కేసులు, ముందస్తు వ్యాజ్యాలు పరిష్కరించబడతాయన్నారు. కక్షిదారులకు ధనం, విలువైన సమయం ఆదా అవుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజీ మార్గం రాజమార్గమని కక్షిదారులకు అవగాహన కల్పించి, అధిక సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యే దిశగా పోలీసు అధికారులు కృషి చేయాలన్నారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం శనివారం 568.50 అడుగుల వద్ద ఉంది. ఇది 252.8110 టీఎంసీలకు సమానంగా ఉంది. సాగర్ జలాశయం నుంచి కుడి కాలువకు 10,350, ఎడమ కాలువకు 8,280, ఎస్ఎల్‌బీసీకు 2,400, వరద కాలువకు 320 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 21,350 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 21,350 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 841.50 అడుగుల వద్ద ఉంది. ఇది 64.0542 టీఎంసీలకు సమానం.

నిమ్మకాయల ధరలు



తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.2,000, గరిష్ట ధర రూ.3,200, మోడల్ ధర రూ.2,600 వరకు పలికింది.

వృద్ధో రక్షతి రక్షితః

వృద్ధాప్యం.. ప్రతి మనిషి జీవితంలో ఓ అనివార్య దశ. అప్పుడు పిల్లలపై ఆధారపడక తప్పని క్లిష్ట పరిస్థితి. ఈ దశలో వారిని ఎంత ప్రేమగా చూసుకుంటే ఆ ప్రభావం మన పిల్లలపై అంత బలంగా పడుతుంది. మన ఆఖరి దశలో వారు అంతకంటే బాగా చూసుకునే వీలుంటుంది. ఇది ఒక జీవన చక్రం. మనం మన తల్లిదండ్రులతో ఎలా మెలుగుతామో.. మళ్లీ మనకు అదే పరిస్థితి పిల్లల నుంచి ఎదురయ్యే రోజు వస్తుందని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలి.

\- గుంటూరు డెస్క్

- 'కనిపెంచే' దైవాలు అమ్మానాన్నలు
- ఆఖరి దశలో వారి సేవే మహాభాగ్యం
- వయోధికులకు భరోసానివ్వాలి
- మలిదశలో అదే మనకు రక్ష

అమ్మ జీవం పోస్తే ఆ జీవనానికి జీవితం ఇచ్చేది నాన్న. తల్లి తన ప్రేమను బిడ్డపై కురిపిస్తే, ఆ బిడ్డకు ఏ కష్టం రాకుండా చూసుకునే వాడే తండ్రి. బిడ్డల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేస్తారు. పిల్లల జీవితం సంతోషంగా ఉండాలని తమ ఇష్టాలను వదిలి, కష్టాలను మరిచిపోతారు. అలా ఒకరు బతుకునిస్తే.. మరోకరు బతకడానికి దారి చూపిస్తారు. తమకు లేని ఆనందం.. ఆస్తి.. చదువు తమ పిల్లలకు ఇవ్వాలని నిత్యం పరితపిస్తారు. దంపతుల్లో ఒకరు కాలం చేసినా మిగిలిన వారు మరో పెళ్లి చేసుకోకుండా పిల్లలను అన్నీ తామై కంటికి రెప్పలా కాపాడుకుంటారు. సర్వస్వం ధారపోసి తమ ప్రతిరూపాలను ఉన్నతంగా నిలబెట్టడానికి కొవ్వొత్తిలా కరిగిపోయే అమృతతుల్యులు వారు. అందుకే తల్లిదండ్రులను ప్రత్యక్ష దైవాలు అంటారు.

వయోభారం, బిడ్డల దూరం.. చింతకు కారణం

నేటి సమాజంలో కన్నబిడ్డలు కలల కొలువుల కోసం రెక్కలు కట్టుకొని ఎగిరిపోతే ఎందరో తల్లిదండ్రులు ఒంటరిగా జీవితాలు వెళ్లదీస్తున్నారు. కొందరు పిల్లలు వేరింటి కాపురాలతో కన్నవారిని విస్మరిస్తున్నారు. ఆస్తులు పంచి ఇవ్వాలంటూ వేధింపులకు గురిచేస్తున్నారు. ఉమ్మడి కుటుంబాల విచ్ఛిన్నం, కన్నబిడ్డల స్వార్థం, మానవ విలువలు లోపించడం వంటివి ప్రస్తుతం వృద్ధ తల్లిదండ్రులకు శాపంగా మారాయి. వయసుడిగిన సమయంలో ఆస్తుల కోసమో,. చాదస్తం అంటూనో ఇంటి నుంచి వారిని గెంటివేయడం లేదా నిరాదరించడం దారుణం.

విలాసాలు ఆనందాన్నివ్వవు

వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా వాటి అమల్లో నేటికీ సరైన ఫలితాలు కనిపించడం లేదన్నది వాస్తవం. నిత్యం ఎందరో వృద్ధులు నిరాదరణకు గురవుతున్నారు. విలాసమైన భవనాలు, పుష్కలంగా డబ్బు, ఇంట్లో పనివారు ఉన్నా ఇవన్నీ తల్లిదండ్రులకు ఎలాంటి ఆనందాన్ని ఇవ్వవు. వద్ధాశ్రమంలో ఎన్ని వసతులు కల్పించినా ప్రతినెలా డబ్బులు పంపించినా సంతోషం ఉండదు. ఆశ్రమంలో ఎందరు పక్కన ఉన్నా సొంతవారు కానరాకుంటే హృదయం ద్రవిస్తూనే ఉంటుంది. కుటుంబ సభ్యులు వదిలారని కొందరు వృద్ధాశ్రమల్లో మగ్గుతుండగా,, మరికొందరు దిక్కుమొక్కులేని అనాథలుగా సమాజంలో భిక్షాటన చేస్తూ దీనస్థితిలో బతుకులీడుస్తున్నారు. కలిగిన కుటుంబాలకు చెందిన వారైతే ఆర్థిక, అనారోగ్య సమస్యలను తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భాలు అనేకం. పెద్దలు చాదస్తం, అనారోగ్యం, మతిస్థిమితం లేక విసిగిస్తున్నారని వారి వద్ద ఆస్తిపాస్తులు రాయించుకుని వీధుల్లో శ్మశానాల్లో వదిలేయడం దారుణమే కాదు.. మహాపాపం..

కన్నతండ్రిపై కర్కశం

'గుంటూరు జిల్లాకు చెందిన మల్లికార్జునరావుకు భార్య, ఇద్దరు కుమార్తెలు. శక్తి ఉన్నంత కాలం కుమార్తెల కోసం ఎంతో కష్టపడ్డారు. ప్రస్తుతం పక్షవాతం రావడం, వృద్ధాప్యంతో తన పనులు కూడా తాను చేసుకోలేని స్థితిలో ఉండటంతో భారమెందుకనుకున్నారో ఏమో ఆ కుమార్తెలు కన్న తండ్రిపై కర్కశంగా వ్యవహరించారు. బతికుండగానే శ్మశానంలో వదిలేసి వెళ్లారు. నిస్సహాయ స్థితిలో పడి ఉన్న ఆయనను ఓ స్వచ్ఛంద సంస్థ సభ్యులు వృద్ధాశ్రమానికి తరలించి సపర్యలు చేస్తున్నారు.'

దత్తపుత్రుడి దుర్నీతి

పల్నాడుకు చెందిన నాగేశ్వరరావు, సావిత్రమ్మ దంపతులకు పెళ్లైౖ ఏళ్లు గడిచినా సంతానం సిద్ధించలేదు. ఎన్ని దానధర్మాలు చేసినా.. మొక్కులు మొక్కినా ఫలితం శూన్యం. దీంతో ఓ అనాథ బాలుడిని దత్తత తీసుకున్నారు. అల్లారుముద్దుగా పెంచారు. మరో అనాథను ఇచ్చి పెళ్లి చేసి మానవత్వం చాటుకున్నారు. ఇల్లు, పొలాలు వారిపేద రాశారు. అయినా ఆ దత్త పుత్రుడు వారిని ఆదరించలేదు. పెద్దలిద్దరినీ వృద్ధాశ్రమానికి తరలించాడు. దాతల ఉదారతే ఆశ్రమంలో ఉన్న వారి ఆకలికి పరమాన్నమైంది.

పిల్లలు దూరమై.. వేదన

బాపట్లకు చెందిన రామయ్య చిన్నప్పుడు పెద్దగా చదవలేదు. కానీ విద్యవిలువ తెలుసు. అందుకే భార్య సీత చెప్పినా వినకుండా కొడుకు, కూతురు హరిష్, హరితను చదివించాడు. గొప్పింటి సంబంధాలను చూసి పెళ్లిళ్లు చేశాడు. ఇద్దరూ సాఫ్ట్‌వేర్‌లే. అమెరికాలో స్థిరపడ్డారు. ఇప్పుడు వయసుడిగిన వృద్ధ తల్లిదండ్రులు బిడ్డలు దగ్గరలేక తీరని వేదన అనుభవిస్తున్నారు. అలాగని బిడ్డలు వారిని వదిలేయలేదు. వీడియో కాల్స్‌లో నిత్యం మాట్లాడుతున్నారు. అన్నింటినీ సమకూరుస్తున్నారు. అయినా వారిలో ఆనందం లేదు. కన్న బిడ్డల దగ్గర గడపాలన్న ఆశ వారిది.



సర్దుకుపోతే సంతోషాలే..

వృద్ధాప్యంలో సగటు మనిషి కోరుకునేవి ఏమీ ఉండవు. వేళకు ఇంత తిండి, అనారోగ్యానికి సంబంధించిన మాత్రలు అందిస్తూ చెంత కూర్చొని కొద్దిసేపు ప్రేమగా పలకరిస్తే చాలు. జీవిత చరమాంకంలో అంతకంటే స్వాంతన, ప్రశాంతత ఏముంటాయి. తల్లిదండ్రులు విసిగిస్తే వారిని పిల్లల్లానే భావించాలి. ఇంట్లో పిల్లలు ఎంత అల్లరి చేసినా విసుగు ఉంటుందా.. ఉండదు కదా.. అలాగే వృద్ధులనూ ఆదరించాలి. వారితో ప్రేమగా మాట్లాడాలి. ముఖ్యంగా కోడళ్ల ప్రవర్తనలో మార్పు రావాలి. అత్తమామలను తల్లిదండ్రులుగానే చూడాలి. మనతో ఎన్నాళ్లుంటారో తెలీదు.. ఆఖరి దశలో ప్రేమగా చూసుకోవాలి. మనిషి పోయాక బాధపడేకంటే ముందు బాగా చూసుకుంటే మనకూ ప్రశాంతత లభిస్తుంది. అలాగే తల్లిదండ్రులూ పిల్లలపై పెత్తనం చలాయించడం, కోడళ్లపై దురుసుగా ప్రవర్తించడం వంటివి మానుకోవాలి. సర్దుకుపోతే అంతా మంచే జరుగుతుంది. ఓర్పు, నేర్పుతో మనవళ్లు, మనవరాళ్లతో కాలక్షేపం చేస్తూ లౌక్యంగా వ్యవహరిస్తే చాలా వరకు కుటుంబ సమస్యలను పరిష్కరించవచ్చు. వృద్ధాశ్రమాలతో పనే ఉండదు. సర్వేజనా సుఖినో భవంతి.



వైభవంగా రథసప్తమి ఉత్సవాలు

భక్తులకు సప్తఅశ్వరథంపై దర్శనమిచ్చిన నృసింహస్వామి



మంగళగిరి: నగరంలో వేంచేసిఉన్న లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో రథసప్తమి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం స్వామివారు సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చారు. అనంతరం స్వామి శేష, గరుడ, హనుమంతుని వాహనాలపై దర్శనమివ్వగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. చక్ర పెరుమాళ్ స్వామి వారికి చక్రస్నానం నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం స్వామి వారు కల్పవృక్ష వాహనం, రాజరాజాధి వాహనం, చంద్రప్రభ వాహనాలపై గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా వాహనాల కైంకర్యపరులు ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిచారు. ఆలయ ఈవో రామకోటిరెడ్డి పర్యవేక్షణలో అర్చకస్వాములు పూజలు నిర్వహించారు.



స్వామివారి గ్రామోత్సవం

ఆయుష్మాన్ వైద్యంలో జిల్లాకు మూడో స్థానం

జిల్లా కలెక్టర్ శివశంకర్‌ను అభినందించిన రాష్ట్ర ప్రభుత్వం

నరసరావుపేట: ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు (ఏబీహెచ్‌ఏ), ఆరోగ్య సేవలను ఆన్‌లైన్‌లో అనుసంధానం చేసి అత్యధిక మందికి సేవలు అందజేసి రాష్ట్రంలో జిల్లాను మూడో స్థానంలోకి తెచ్చినందుకు కలెక్టర్ ఎల్.శివశంకర్‌ను శనివారం రాష్ట్ర ప్రభుత్వం అభినందించింది. ఈ మేరకు ఈ ప్రగతిని సాధించడంలో కృషి చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.శోభారాణి, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని ఆయన కోరారు. గత ఏడాది అక్టోబరు 20 నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు ఒక లక్ష జనాభాలో అత్యధికంగా ఆన్‌లైన్ సర్వీసులు అందించడంతో జిల్లాకు మూడో స్థానం లభించింది. ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు అందజేసిన వారికి ప్రతి పట్టణ, గ్రామ ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యాధికారులు, ఫార్మసిస్టులు, ఎల్టీలు అందించిన వైద్య సేవలు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్‌లో అనుసంధానిస్తున్నారు. వైద్యులు అందించే వైద్యం, ల్యాబ్ పరీక్షలు, ఉచితంగా అందించే మందులు వివరాలను ఆన్‌లైన్ చేస్తారు. ఆ వివరాలతో దేశంలో ఇతర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాలనుకున్నా, వారి ఆరోగ్య నివేదికను ఆన్‌లైన్‌లో తెలుసుకొని ఉచితంగా ఆరోగ్య సేవలు అందుకునే విధంగా ఈ హెల్త్ కార్డులు ఉపయోగపడతాయని వైద్యాధికారులు తెలియజేశారు.

వ్యాసభగవానుడి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు ప్రారంభం

అమరావతి: నాలుగు వేదాలు, భారత, భాగవత, అష్టాదశ పురాణాలను ప్రపంచానికి అందించిన వేదవ్యాస భగవానునికి శనివారం వైకుంఠపురంలోని వ్యాస సనాతన ధర్మక్షేత్రంలో విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. భవఘ్ని గురూజీ దంపతులకు రక్షాబంధనం గావించారు. ఐదు రోజుల పాటు మహోత్సవాలను నిర్వహించేందుకు వేదపండితులకు దీక్షావస్త్రాలు అందజేశారు. అనంతరం అఖండ దీపస్థాపన, గోపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భవఘ్ని గురూజీ భక్తులనుద్దేశించి మాట్లాడుతూ సనాతన హైందవ ధర్మ రక్షణకు వేదవ్యాస భగవానుడు ప్రపంచానికి చూపిన మార్గాన్ని మానవాళి ఆచరించాలన్నారు. దేవుని పూజించడం ఒక ఎత్తయితే భగవంతుడు మనకు సూచించిన విధానాలు, ఆచారాలు, పద్ధతులను ఆచరించి సన్మార్గంలో నడవాలని చెప్పారు. వేదవ్యాస భగవానుడు మానవాళికి అందించిన వేదాలు, పురాణాలు, భారత, భాగవతాల్లో ఇమిడి ఉన్న జ్ఞానాన్ని గ్రహించి పరివర్తనతో కూడిన జీవనం అలవాటు చేసుకోవాలని సూచించారు. అందుకే వ్యాసభగవానుడు అందించిన వేదాలు, ఉపనిషత్తులు, అష్టాదశ పురాణాలు, భారత, భగవతాలను గురించి తెలుసుకోవడానికి గ్యాలరీతో పాటుగా గ్రంథాలయాన్ని కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. 29వ తేదీ ప్రధానవేదికార్చన, ద్వాదశ పాత్ర సాధన, ప్రతిష్టామూర్తులకు లక్ష్మణోద్ధారణం, నేత్రోన్మీలనం, సాయంత్రం 5 గంటలకు వ్యాససహస్రనామ హోమం, 108 బిందెలతో జలాధివాసం కార్యక్రమాలు ఉంటాయన్నారు. తొలి రోజు కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



వేదవ్యాస భగవానుడిని పూజిస్తున్న భవఘ్ని గురూజీ

బాపట్లకు మెడికల్ కళాశాల వరం

- నాబార్డు నిధులతో పనులు వేగవంతం
- మెడికల్ కాలేజీ శంకుస్థాపనలో ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల: బాపట్లకు మెడికల్ కళాశాల ఓ వరంలాంటిదని ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. మెడికల్ కళాశాల శంకుస్థాపన పనులు శనివారం చేపట్టారు. భూమి పూజ చేపట్టి శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, నాబార్డ్ చైర్మన్ చింతల చొరవతో బాపట్ల కళాశాలను స్టేజ్-2లో పొందుపరచడం జరిగిందన్నారు. బాపట్ల ప్రాంతంలో 1981లో కోన ప్రభాకర్‌రావు ఇంజినీరింగ్ కళాశాలతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయగా, ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చొరవతో మెడికల్ కళాశాల వచ్చిందన్నారు. మెడికల్ కళాశాల కోసం 57 ఎకరాల భూమిని ఉచితంగా ఇచ్చిన సూర్య సత్యనారాయణ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. రూ.510 కోట్లతో చేపట్టిన బాపట్ల మెడికల్ కళాశాలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి వేగంగా నిర్మాణ పనులు చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించడం జరిగిందన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణంతో రైలుపేట మొత్తం అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

మ్యాప్‌ల పరిశీలన..

మెడికల్ కళాశాలకు సంబంధించిన మ్యాపులను ఎమ్మెల్యే కోన రఘుపతి పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి సతీమణి రమాదేవి, పార్టీ మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, దొంతి రెడ్డి, సీతారామరెడ్డి, డీఈ భాగ్యలక్ష్మి, ఏఈ సతీష్, నాయకులు కన్నా మామిడి, కొట్ర లక్ష్మీనారాయణ, ఎంపీడీవో రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెండో దశ అభివృద్ధి పనులకు శ్రీకారం

- అభివృద్ధి పథంలో జేఎన్‌టీయూఎన్ ఇంజినీరింగ్ కళాశాల
- రూ.36 కోట్ల పనులకు భూమిపూజ

నరసరావుపేట రూరల్: జిల్లాలో ప్రతిష్టాత్మకమైన జేఎన్‌టీయూఎన్ ఇంజినీరింగ్ కళాశాల రెండవ దశ అభివృద్ధి పనులకు అడుగు పడింది. సుమారు రూ.36 కోట్లతో స్పోర్ట్స్ కాంప్లెక్స్, అంతర్గత రహదారులు, డ్రెయిన్లు, ఇంజినీరింగ్ బిల్డింగ్, అతిథిగృహం నిర్మించనున్నారు. ఆయా పనులకు శనివారం కాకానిలోని జేఎన్‌టీయూఎన్ కళాశాల ప్రాంగణంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. అభివృద్ధి పనుల భూమి పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి, జేఎన్‌టీయూ వీసీ డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజు, జేఎన్‌టీయూ ఎగ్జిక్యూటివ్ కౌన్సెల్ సభ్యుడు మిట్టపల్లి వెంకటకోటేశ్వరరావు, రెక్టార్ రమణ, రిజిస్ట్రార్ సుమలత, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీగా తీర్చిదిద్దుతాం

కళాశాల నిర్మాణం మొదటి దశలో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, అకడమిక్ బ్లాక్‌తో పాటు వసతిగృహాలను నిర్మిస్తున్నాం. జూలై నెలకు వీటి నిర్మాణాలు పూర్తవుతాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పూర్తిస్థాయిలో ఈ క్యాంపస్ నుంచే తరగతులు నిర్వహిస్తాం. రెండవ దశలో ఇప్పుడు ప్రారంభించిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేసి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువస్తాం.

\- డాక్టర్ గోపిరెడ్డి, ఎమ్మెల్యే

విలువలతో కూడిన విద్యానిలయంగా..

విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జేఎన్‌టీయూఎన్ కళాశాలకు నిధులను మంజూరు చేస్తున్నారు. గతంలో కళాశాలపై సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లలేదు. మూడు బ్యాచ్‌లు కళాశాల క్యాంపస్‌ను చూడకుండానే అద్దె భవనాల్లో తరగతులు పూర్తిచేసి బయటకు వెళ్లాయి. కళాశాల నిర్మాణంపై సమీక్షలో సీఎం జగన్‌కు ఈ విషయం తెలిసి బాధపడ్డారు. భవనాల నిర్మాణాలను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు.

\- ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి, చైర్మన్, ఉన్నత విద్యామండలి

నరసరావుపేటకు తలమానికంగా..

అత్యాధునిక వసతులతో నిర్మిస్తున్న జేఎన్‌టీయూఎన్ కళాశాల ప్రాంగణం నరసరావుపేటకు తలమానికంగా నిలుస్తుంది. సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ కారణంగా వినూత్న డిజైన్‌లతో కళాశాల నిర్మాణం జరుగుతోంది. భవిష్యత్‌లో కళాశాలను యూనివర్సిటీగా మార్చేందుకు అవకాశాలు ఉన్నాయి. విద్యార్థులకు జేఎన్‌టీయూ ద్వారా నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చింది.

\- డాక్టర్ ప్రసాదరాజు, వైస్ చాన్సలర్, జేఎన్‌టీయూకే



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILES

DRIVING SCHOOL

■ గాంధీ డ్రైవింగ్ స్కూల్ నందు అనుభవ జ్ఞులైన స్త్రీ/పు॥ లకు కారు డ్రైవింగ్, స్త్రీలకు టూవీలర్ నేర్పించబడును. 5/1 బ్రాడీపేట, గుంటూరు ✆9297309612, 9347807270

EDUCATION

■ ఒకే సం॥లో Govt.Job మెరిట్‌పై సాధించగలిగే విధంగా 10th/ఇంటర్/ITI/డిప్లొమా/ డిగ్రీ వారికి సింగిల్ కోచింగ్‌లో సాధించగలిగే విధంగా శిక్షణ. విజయశ్రీ కోచింగ్. 9948657324

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ. సంప్ర॥ శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt ✆8008145999

COACHING

■ లాంగ్ & షార్ట్ టర్మ్ కోచింగ్ ఫర్ EAPCET 2023, ఇంటర్ (రెగ్యులర్/సప్లిమెంటరీ) ట్యూషన్స్ చెప్పబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73865 51911

■ ఏపీపీఎస్సీ గ్రూప్-1,2,4, ఎస్సై, కానిస్టేబుల్, పంచాయతీ సెక్రటరీ వంటి పోటీ పరీక్షలకు ఇంటెన్సివ్ కోచింగ్ ఇవ్వబడును. నలంద కోచింగ్ సెంటర్, 4/17, బ్రాడీపేట, గుంటూరు. 9440181403

SPOKEN ENGLISH

■ కేవలం 30రోజుల్లో తేలికైన పద్ధతుల ద్వారా గ్రామర్‌తో సహా పూర్తిగా స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పబడును. కంప్యూటర్ బేసిక్స్ కూడా పూర్తిగా నేర్పబడును. హోమ్ ట్యూషన్స్ చెప్పబడును. నలంద కోచింగ్ సెంటర్, 4/17, బ్రాడీపేట, గుంటూరు. 9440181403

REAL ESTATE

■ హైదరాబాద్ & గుంటూరు, గోరంట్ల, రెడ్డిపాలెం, లాం, మంగళగిరి, పెద్దకాని మొదలగు గ్రామాలలోని ఇళ్ళు, స్థలములు, పొలములు ప్లాట్లు & జనచైతన్య ప్లాట్లు అ/కొ సంప్ర॥ 6281494079

■ ఆటోనగర్ 4/3 పాయి వెంకటేశ్వర టవర్స్ నందు లగ్జరీ సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ 808Sft సౌత్ ఫేస్ & దేవాపురం 4వలైను గాంధీ బొమ్మ దగ్గర 96గజాలు (18x48) తూర్పు ఫేస్ ఖాళీ స్థలం అమ్మబడును.9849308838

■ హైదరాబాద్ & గుంటూరు గోరంట్ల, రెడ్డిపాలెం, లాం, మంగళగిరి, పెద్దకాని మొదలగు గ్రామాలలో ఇళ్ళు, స్థలములు పొలములు ప్లాట్లు & జనచైతన్య ప్లాట్లు అ/కొ సంప్ర: 6281494079

■ గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి, కల్పతరువు లాం, చలపతి, సాసైటీ, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, కొత్తబైపాస్, ప్రైవేట్ వెంచర్స్ & జనచైతన్య ప్లాట్స్ అ/కొ 8492770739

■ గుంటూరు, గోరంట్ల, లాం పరిసర ప్రాంతాలలోని ఇళ్ళు, స్థలములు, అపార్ట్‌మెంట్లు, జనచైతన్య GPR, ఉడా అప్రూవల్ ప్లాట్లు మీ ప్లాట్లు తెలియక పోయిన అ/కొ సంప్ర: 9441065439

■ గుంటూరులో గోరంట్ల చుట్టుప్రక్కల ఇన్నర్‌రింగ్ రోడ్ భాష్యం స్కూలు చుట్టుప్రక్కల జనచైతన్య & ఇతర వెంచర్‌లలో ప్లాట్లు స్థలములు అమ్మదలచిన /కొనదలచిన సంప్ర: కె. విజయ. 9169446789

■ గుంటూరు పరిసర ప్రాంతాలలో రోడ్డు పోటు ఉన్న ప్లాట్లు కొనబడును. మార్టిగేజ్‌లోన్స్,హౌస్ లోన్స్, హౌస్ ప్లాట్స్ ఇప్పించబడును. హౌస్ కన్‌స్ట్రక్షన్ కూడా చేయబడును ✆9848275714

■ గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & మల్లికార్జునపురం కాలనీ & జనచైతన్య వెంచర్‌లో అజయ్, విజయ్, ప్రగతి,అర్జున్, దివ్య,భారతి ప్లాట్లు అ/కొ. నెం: 9848986831. మస్తాం లతీష్ గౌడ్.

■ నరసరావుపేట మున్సిపాలిటీ దగ్గరలో తక్షణం గృహ నిర్మాణానికి అనువుగా ఉన్న అప్రూవల్ లే అవుట్‌లో 3.75 సెంట్లు (187 గజాలు) కేవలం 6 లక్షలు మాత్రమే స్పాట్‌రిజిస్ట్రేషన్EMI కలదు. 8827894789

FOR SALE

■ గుంటూరు అరండల్‌పేట 3/2, జైన్ టెంపుల్ ఎదురుగా గల కమర్షియల్ ఏరియాలో 1800 చ॥ అడుగుల షాపులు అమ్మబడును. సంప్ర: ✆ 98859 59888

FLAT FOR SALE

■ గుంటూరు సిటీ శ్యామలానగర్‌లో 100% గేటెడ్ కమ్యూనిటీ వాస్తు ప్రకారం & 100% పూర్తి సౌకర్యాలతో ఈస్ట్ & వెస్ట్ ఫేస్ ప్రీమియం డూప్లెక్స్ విల్లాస్ అమ్మకానికి కలవు. ✆ 8309719958

■ గుంటూరు సిటీ S.V.N. కాలనీ (వైష్ణవి నగర్) 1665 Sft, All 3 BHK, East/West ఫేసింగ్, Ready to occupy ఫుల్లీ ఫినిష్డ్ ప్రీమియం ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. తేజ ఇన్‌ఫ్రా డెవలపర్స్ వారి ప్రాజెక్ట్. ✆ 8309719958

■ 3 B/R Flat East face 2270 Sft, Full Finshed ready to occupy, Ratnagiri colony, 1st line, Near Reliance mart, Guntur ✆9100029529

HOUSE FOR SALE

■ గుంటూరు లాలాపేట పెద్ద మసీదు వద్ద 110 చగ॥ పడమర ఫేసింగ్ ఇళ్ళు, 60చగ॥ ఉత్తరం ఫేసింగ్ ఖాళీస్థలం అమ్మకానికి కలదు. సంప్ర॥ ✆9182513352

■ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో యూనిగ్లోబల్ స్కూల్‌కి దగ్గరలో 144చ॥గ॥ ఇండిపెండెంట్ హౌస్ అతి తక్కువ ధరలో అమ్మకమునకు కలదు. 9966666084, 7396704509

■ SVN కాలనీ Extn., తారకరామానగర్ '0' లైను, జయంతినగర్ 1వ లైనులో 330 చ॥ గ॥ (40x76), 3ఫ్లోర్ బెడ్ రూమ్‌లు ఫ్లాట్స్ కట్టిన బిల్డింగ్ అమ్మకమునకు కలదు.2.40 Crore సంప్ర॥ 94415 03588.

LAND FOR SALE

■ ప్రకాశం జిల్లా త్రిపురాంతకము నందు 10 ఎకరముల భూమి అమ్మబడును. కావలసినవారు సంప్రదించగలరు. సెల్ నెం: 9849849311

■ గుంటూరు ఆటోనగర్ ఫేస్ 1 & 2 SBI బ్యాంక్ దగ్గర ప్లాట్ నెం. 230 నందు 300 గజాలు స్థలములో అందులో 150గ॥ల రేకుల షెడ్ నిర్మించిన 20HPకరెంట్ కలిగి 300గ॥ స్థలం అమ్మబడును ✆9177112423

OLD BUILDING

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిళ్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడును. పాత కలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE

■ ఫ్లాష్, ఫ్లాష్ !! 39నెలల్లో మీ పెట్టుబడి రెట్టింపు తో బై బ్యాక్ సూపర్ గోయింగ్ ఏరియా చిలకలూరిపేట 3 హైవేస్ మధ్య DTCP అప్రూవ్డ్ లే అవుట్. చ.గ 4,500/-లకే స్పాట్ రిజిస్ట్రేషన్. 9390087605

■ గుంటూరు బస్టాండ్‌కి 6కి.మీ పూర్తి డెవలప్ వెంచర్ నందు చ.గ రూ.5,500/- మాత్రమే. 8 కి.మీ హైవే రోడ్ ప్రక్కన వెంచర్‌లో చ.గ. 8,500/- మాత్రమే. స్పాట్ రి. 83175 28192

■ చీరాల వేటపాలెంలో అనుమల్లిపేట రైతు భరోసా కేంద్రం ఎదురుగా ప్లాట్ నెం 2, 5సెంట్లు ఖాళీ స్థలము రోడ్డు ఫేసింగ్ ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర॥ 8977922666, 9849850156

■ గుంటూరు బస్టాండ్‌కి 7 కి.మీ. డెవలప్ వెంచర్స్ నందు 120 చ.గ.ప్లాటు రూ.7 లక్షలు (ఉప్పలపాడు) మరియు 162 చ.గ. రూ.15 లక్షలు (బుడంపాడు) స్పాట్ రి. 83175 28192

TOLET COMMERCIAL

■ గుంటూరు బ్రాడీపేట, 4/7 SOCH షాపుపైన 1వ ఫ్లోర్ లో 1285Sft, మున్సిపల్ వాటర్ & సెల్లార్‌తో అద్దెకు కలదు. మరియు చిన్న షాపులో కూడా అద్దెకు కలవు. సంప్ర॥ 9177970111

VILLAS FOR SALE

■ గుంటూరు సిటి ఇన్నర్‌రింగ్‌రోడ్ ఇన్నర్ స్క్వేర్ రెస్టారెంట్‌కి దగ్గర 150 చ॥గ॥ల లో లగ్జరీ డూప్లెక్స్ విల్లాస్ అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9393789444

TOLET

■ పలకలూరురోడ్, మయూరి నందన్ లో 1st ఫ్లోర్, 3bhk, N-E/F, ఫుల్ వుడ్ వర్క్, అన్ని వసతులతో అద్దెకు కలదు. 9354289136

■ 2BHK (East Facing) Flat No.101, Kalyan Anjaneya Residency, 2/1, Brodipet, Guntur. Cell: 9866320410

SERVICES

ASTROLOGY

■ Numerology & Astrology : new born baby names, C-Section timing, Shop names, vehicle no's, Marraige compatabality, student education Cont ✆9392780617

■ ICAS వైజాగ్, జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ, నాడీ జ్యోతిష్యం సర్టిఫైడ్ డిప్లొమో కోర్సులు, ఆన్‌లైన్ నేర్పబడును. తేది.12-02-23. ఫోన్: 99666 66859, www.icasindia.org

BUSINESS OFFER

■ Looking To Buy / Lease a Running School. We also support to upgrade infrastructure & faculty based on need. Call : 7036005566

FOR SALE

■ తెనాలి చెరువులోగల మంచి టర్నోవర్‌తో రన్నింగ్‌లో ఉన్న ప్రముఖ సూపర్ మార్కెట్ పర్నిచర్ అండ్ స్టాక్‌లో కలిపి అమ్మబడును. వివరములకు సంప్రదించండి. 9246440125

GOLD FINANCE

■ సంప్ర. సెల్: 79977 89771, బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్)

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

OLD AGE HOME

■ Tanmayee ఓల్డ్‌ఏజ్‌హోం, విజయవాడ, వృద్ధులు, అనారోగ్యముతో ఉన్నమీకుటుంబసభ్యులను మా హోంలో మాకుటుంబసభ్యులవలే చూసుకుంటాం. 8897730222, 7093911010, 9573000987.

PEST CONTROL

■ చెదపురుగులు బొద్దింకలు నివారణ: 5 సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

WANTED

■ చైత్ర గ్రాఫిక్స్ నందు పనిచేయుటకు DTP ఆపరేటర్స్ లేడీస్/జంట్స్ వెంటనే కావలెను. అర్హత: తెలుగు టైపింగ్, ఫోటోషాప్, పేజీమేకర్ తెలిసిన వారికి ప్రాధాన్యత. 9440787610

■ Wanted Teachers Pre KG to 2nd Academic Incharge, Fluency in English is Must. Montessori School, Guntur. 8121400100

■ Wanted Marketing Executive(Male) for a Reputed Packaging industry. Loc: Guntur. Qul: Any Degree. Age: 20-35y, Sal: 20k+ Incentives. 9398450877

■ వైష్ణవి కాలేజీ రైల్వే స్టేషన్ రోడ్, తెనాలి నందు గల హాస్టల్‌లో ఉండుటానికి ఆసక్తి ఉన్న లేడీ కేర్ టేకర్ అండ్ జంట్స్ కేర్ టేకర్ కావలెను. అర్హత: ఏదేని డిగ్రీ. 9701399994

■ ప్రముఖ విద్యాసంస్థకు పనిచేయుటకు PRO/ టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, కమీషన్ ఇవ్వబడును. అర్హత: ఇంటర్/డిగ్రీ. 9966977267

■ శ్రీరామ్ ఫైనాన్స్ నరసరావుపేట బ్రాంచ్ నందు లైఫ్ ఇన్సూరెన్స్ డివిజన్‌లో సేల్స్ మేనేజర్లు కావలెను. డిగ్రీ/మార్కెటింగ్ అనుభవం కలవారు సంప్ర॥ 9502003459

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

■ హెల్పర్స్ మరియు కంప్యూటర్ పై అనుభవం కలిగిన వారు గుంటూరులో ప్రముఖ క్లాత్ షాపు నందు పనిచేయుటకు కావలెను. ఆకర్షణీయమైన జీతం సంప్ర॥ 9849414145

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. అర్హత: 6-ఇంటర్, శాలరీ: 8000-12,000, టైం: 9.30-5.30. సంప్ర॥ 8886913051

■ షాపులో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. జీతం: 12,000/- అర్హత: 10th పాస్, వయస్సు 28సం॥ ॥ పై వారు సంప్ర॥ చిన్నారిలోకం షోరూమ్, గుంటూరు. 8688625816, 7893469484

■ ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు జీతం. మరిన్ని వివరాలకై సంప్ర॥ 6301728311

■ ప్రముఖ స్పిన్నింగ్ మిల్ నందు పనిచేయుటకు 5-10 సం॥ అనుభవం గల మార్కెటింగ్ మేనేజర్ కావలెను. సంప్ర॥ ✆9515661399, email : spinningindus@gmail.com

■ గుంటూరు లోకల్ నందు పనిచేయుటకు 2 సం॥ అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీ:18000, PF, ESI కలదు ✆9100097782

■ డ్రైవర్ మరియు అసిస్టెంట్ కావలెను. వ:25-40 సం॥, అ: 10th. సంప్ర॥ ✆8247261952

■ గుంటూరు చౌడవరంలో శ్రీ గణపతి సచ్చిదానంద ఆశ్రమములో వున్న ఆంజనేయ, రాజరాజేశ్వరి, వినాయక స్వాముల దేవాలయము నందు సేవ చేయుటకు పూజారులు కావలెను. పారితోషికముతోపాటు వసతి, పిల్లలకు ఉచిత విద్య తదితర సౌకర్యములు కలవు. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారి భక్తులకు ప్రాధాన్యత. గోపికృష్ణ. 9846514546

■ హైటెక్ ఆన్‌లైన్ స్టోర్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 25,000-50,000, 2/2 బ్రాడీపేట. 7675016352

■ నల్లపాడు రోడ్డులో HP పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు స్త్రీ/పురుష అభ్యర్థులు కావలెను. జీ: 10,000/-, రోజు బేటా 125/- అనుభవం గల వారికి ప్రాధాన్యత. 9948783300, 9492300546

■ ప్రముఖ మొబైల్ సంస్థ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్ & టెలికాలర్స్, గుంటూరు, తెనాలి, నరసరావుపేట, వినుకొండ, పిడుగురాళ్ళ & సత్తెనపల్లి ఏరియాలలో చేయుటకు అర్జెంటుగా కావలెను ✆7386866833

■ గుంటూరులోని తేజ మీడియా నందు లేడీ మేనేజర్ గుడ్‌లుకింగ్ యాంకర్స్‌కావలెను.కమ్యూనికేషన్‌స్కిల్స్ తెలుగు టైపింగ్, కంప్యూటర్ నాలెడ్జి తప్పనిసరి ✆7382472349,email:tejamedia.hr@gmail.com

■ నర్సులు (ANM, GNM) వాచ్‌మెన్, ఆయా కావలెను. భర్త వాచ్‌మెన్‌గా భార్య ఆయాగా పనిచేయుటకు కావలెను. భార్యభర్తలకు ఉచిత వసతి కల్పించబడును. యశ్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. సం: 9398281363, 9618655448, 9490025227

■ Joy & Shine Wellness center నందు వర్క్ చేయుటకు P/T, F/T కో-ఆర్డినేటర్స్ కావలెను. Age: 18+, Sal : 6000-15000 ✆9959651412

■ We are looking for experienced 3DS Max Interior designer with experience at Lakshmipuram, Guntur ✆9848924000

■ Wanted female B.Pharmacist, D.Pharmacist 8 hours shift and experience Lady Computer operator, GNM, ANM Nursing staff ✆8498999939, 9848992600

■ విశ్వనాథ్ స్టూడియోలో వర్క్ చేయుటకు ఫొటో ఫ్రేమ్ వర్క్స్ మరియు హెల్పర్స్ కావలెను. 7వలైను మెయిన్ రోడ్డు అరండల్ పేట, గుంటూరు. సంప్ర॥ 8886849439

■ గుంటూరులోని హాస్పిటల్ నందు ANM, MPHW, GNM (Female) నర్సింగ్ స్టాఫ్ (వసతి కలదు) ఆయాలు, PRO's, 10th పాస్ అయిన యువకులు & లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. 9177258579

■ Vacancies in Manufacturing Company at Auto Nagar, Guntur. Priority for Married Women Candidates. Qual: B.Tech (Except Civil) Send Resume to rao@vasthi.com. Contact: 9063183834

■ బార్ & రెస్టారెంట్లో పనిచేయుటకు P/T, F/T వెయిటర్లు, సప్లయర్స్, వంట మాస్టర్లు, లిక్కర్ బాయ్స్ కావలెను. రూం+భోజన వసతి సౌకర్యం కలదు. సంప్ర॥ 9573271161, 8143198968

■ గుంటూరు సిటీలోని ప్రముఖ టెలికాలింగ్ ఆఫీసు నందు వర్క్ చేయుటకు సీనియర్ టెలికాలర్స్ కావలెను. (జీతం:15000) అర్హత:డిగ్రీ ఆపైన. సంప్ర॥ ✆9282909090

■ ప్రముఖ కంపెనీ నందు చిలకలూరిపేటలో పని చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. అర్హత: 7th-డిగ్రీ (పాస్/ఫెయిల్) వయస్సు 30సం॥లోపు జీతం: 12-30వేలు. 9959937053, 8555013927

■ గుంటూరు & తెనాలి నందు గల ప్రముఖ కళాశాలలో పనిచేయుటకు లేడి టెలికాలర్స్ & లేడి కంప్యూటర్ ఆపరేటర్స్ & MLT బోధించుటకు ఫ్యాకల్టీ కావలెను. 9182179359, 8885999177

■ Required 2 Wheeler experience Sales excutive for Guntur Location. Qul: Inter and above. Sal: 12-15K Cont : ✆9381824919

■ పిడుగురాళ్ళలోని ప్రముఖ ట్రాక్టర్‌షోరూమ్ నందు పనిచేయుటకు ట్రాక్టర్ సేల్స్‌మెన్స్ కావలెను. మంచిజీతం+ ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర: 7995078160, 7995078163

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ గుంటూరు లోకల్ సిటీ నందు బృందావన్ గార్డెన్స్, ఏటుకూరు బైపాస్, పొన్నూరుగుంట నందు 12గం॥ డ్యూటీ, 10వేలు, 10th pass/fail. Age: 45-50. 8564079999

■ గుంటూరు పెదపలకలూరు రోడ్‌లోని Virit Toppers IIT అకాడమీలో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, ఇన్‌ఛార్జెస్ & స్వీపర్స్ కావలెను. No Time Pass కాల్స్. సంప్ర: 7671875165

■ వంట మనిషి కావలెను. గుంటూరు పట్టణములో ఏ.టి. అగ్రహారం నందు గృహములో వంట చేయుటకు అనుభవము కలిగిన (ఆడ) వంట మనిషి కావలెను. ✆ 9398891579

■ గుంటూరు మ్యారేజ్ బ్యూరో నందు పని చేయుటకు ఫీమేల్ టెలికాలర్స్ (With Data Entry) కావలెను. అర్హత: ఇంటర్ నుండి పి.జి. వయస్సు 25 నుండి 40 సం॥ అనుభవం 3సం॥లు కల్గి ఉండాలి జీతం: రూ.12,000+ఇన్సెంటివ్స్. సం॥ సెల్: 9393783888, 9640633359

■ ప్రముఖ సంస్థలో జంట్స్ సెక్యూరిటి గార్డ్స్ 8గం॥ డ్యూటీ బాపట్లలో & తెనాలిలో జంట్స్, లేడీ సెక్యూరిటీ గార్డ్స్ 8గం॥ డ్యూటీ చేయుటకు కావలెను. 10thపాస్. 8106220281, 6300049854

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586

■ Need Recovery Executives Age:21+ Guntur. Local Candidates only. Freshers only. Salary : 9000 & 12,000. ✆ 8121502699

■ దేశంలోనే నెం.1 నెట్వర్క్ GTPL ద్వారా మన బాపట్లలో కేబుల్ ఇంటర్నెట్ మరియు OTT సేవలు ప్రారంభించబోతున్న బాపట్ల కేబుల్ టెలివిజన్ నెట్వర్క్ సంస్థ నందు పనిచేయుటకు టెక్నీషియన్స్ అసిస్టెంట్స్ కావలెను. Q: ఇంటర్ ఆపైన. 9479475757

■ Wanted Wow బ్యూటీ స్టూడియో నందు పనిచేయుటకు అనుభవంగల లేడీబ్యూటీషియన్స్ కావలెను. ESI హాస్పిటల్ దగ్గర, సాయికృప అపార్ట్‌మెంట్‌ప్రక్కన,గుంటూరు ✆7386088007

■ గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్ రైల్వేగేటు దగ్గర HP పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు పంప్‌గర్ల్స్, పంప్‌బాయ్స్ అర్జెంటుగా కావలెను. మంచిజీతం. సంప్ర॥ ✆9441128320, 8074168903

■ ప్రముఖ Pvt. LTD కంపెనీ నందు బాపట్ల, గుంటూరు, అద్దంకి, నరసరావుపేటలలో పనిచేయుటకు యువతీయువకులు కావలెను. ఫిక్స్‌డ్ శాలరీ+ కమీషన్ అ:7th-డిగ్రీ ✆9912353046,9177881429

■ ప్రముఖ కాలేజి కొరకు గుంటూరులో పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత : Any Degree. గుంటూరు సిటీ వారికి ప్రాధాన్యత. సంప్ర॥ ✆ 9441178494

■ Wanted English, Hindi, Social Teachers VI-X E.M. Salary Negotiable, Free Boarding, Lodging. Cont: Paparao High School, K.Uppalapadu Near Tanguturu, Prakasam (Dist.) ✆ 99490 96381.

■ మార్ట్, బెంగుళూరు కంపెనీ తరఫున గుంటూరు, కృష్ణాజిల్లా, మార్కెటింగ్, బాత్‌రూమ్ క్లీన్ చేయుటకు కావలెను. పురుషులకు ప్రాధాన్యత. జీతం : రూ. 15,000+3000. ఫోన్ చేయండి. ✆ 79935 59233, 96663 98999

■ Training and Placement Officer కావలెను. Python and Java Teacher కావలెను. సంప్రదించండి. ✆ 90100 24191, 93466 75483

■ Wanted Receptionists, Accountants (B.Com), Clerks & Supervisors. Qlf: Any Degree, Fluency in English & Telugu, Computer Skills. Contact: Sri Mathrudevi Viswa shanthi Ashram, Penchalakona, Rapuru (M), SPSR Nellore Dist. Ph: 97051 86006. Email Resume to: smvatrust12@gmail.com

■ గుంటూరు జిల్లాలో ప్రముఖ ఫైనాన్స్ Recovery సంస్థ నందు పనిచేయుటకు ఆసక్తి గల యువకులు(M)కావలెను. Male కలెక్షన్ & రేపో ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q:10th-డిగ్రీ, సం॥ ✆ 79970 01774, 7989854789, వాట్సాప్:7799111098

■ Wanted Teachers for 6th to 10th N.S Spoken English & PET at Addanki ✆ 92907 52598, 97011 47680.

■ మారం వెంకారెడ్డి రియల్ ఎస్టేట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, గుంటూరు నందు పని చేయుటకు రియల్ ఎస్టేట్ రంగంలో అనుభవం కలిగిన Marketing Managers కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెం: ✆ 80744 32717, 98490 00978.

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, టోస్ట్ డ్రైవరు-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44846.

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడలో వృద్ధులను / పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు (M/F) కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం 16,000/- ✆ 96405 28899, 96406 48899

■ RC డ్రైఫ్రూట్స్ & స్పైసెస్ షాప్ నందు లేడీస్ స్టాఫ్ కావలెను, అర్హత 10th, బ్రిడ్జి నగర్ మెయిన్ రోడ్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు. ఫోన్ : 9885563068, 9505280446.

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ J.Group కంపెనీ హైదరాబాద్‌లో పని చేయుటకు ఉత్సాహవంతమైన యువకులు కావలెను. Age: 18 to 30k, సాలరీ: 14,000 to 40,000/- + కమీషన్. Qualification: 10th, ఇంటర్, డిగ్రీ. ఫోన్: 9666688883.

■ Accountants For CA Firm. Tally & excel, fresh / experience. pavanaryamvsr@gmail.com

■ అంజన్న హోంకేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 26000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో Hyd. ఫోన్ : 9995688882, 9963489661.

■ గుంటూరు జిల్లా వ్యాప్తంగా మార్కెటింగ్ చేయుటకు,గుంటూరు సిటీకి చెందిన సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం: 15,000+ (5000+ Target Incentives)+ (T.A., D.A.,) 7702858589.

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చేజింగ్ జట్లదే విజయం...

Regional sponsor District sponsor

ఉత్కంఠభరితంగా సాక్షి ప్రీమియర్ లీగ్

నరసరావుపేట రూరల్: సాక్షి ప్రీమియర్ లీగ్ పోటీలు నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో కొనసాగుతున్నాయి. నాలుగో రోజు పోటీల్లో మూడు మ్యాచ్‌లు నిర్వహించారు. మ్యాచ్‌ల్లో గెలుపొందిన మూడు జట్లు లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించాయి. మ్యాచ్‌లకు అంపైర్లుగా పి.అజయ్, కె.నవీన్‌రెడ్డి, జె.కోటేశ్వరరావు వ్యవహరించారు. ఎన్‌ఈసీ కళాశాల పీడీ ఎల్.కృష్ణారెడ్డి, నిట్ కళాశాల పీడీ రాజేంద్రబాబు మ్యాచ్‌లు పర్యవేక్షించారు.

నేటి మ్యాచ్‌లు...

ఐదో రోజు మ్యాచ్‌ల్లో భాగంగా నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో మూడు మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. మొదటి మ్యాచ్ బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల– నలంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ, రెండో మ్యాచ్ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ – కేహెచ్‌ఐటీ, మూడో మ్యాచ్ ఆర్‌వీఆర్‌జేసీ కళాశాల– సాయితిరుమల ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య నిర్వహించనున్నారు.

సత్తా చాటిన కృష్ణవేణి..



ఫస్ట్ మ్యాచ్‌లో విజయం సాధించిన కల్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ జట్టు, మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్ చారీపవన్

ఎన్‌ఈసీ కళాశాల మైదానంలో నిర్వహించిన మొదటి మ్యాచ్‌లో కల్లం హరనాథరెడ్డి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(కేహెచ్ఐటీ)– కృష్ణవేణి డిగ్రీ కళాశాల జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి కేహెచ్‌ఐటీ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన కృష్ణవేణి డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 82 పరుగులు చేసింది. జట్టులోని వన్య అత్యధికంగా 18 పరుగులు సాధించాడు. కేహెచ్‌ఐటీ బౌలర్ చారీపవన్ మూడు వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్ దిగిన కేహెచ్ఐటీ జట్టు 83 పరుగుల లక్ష్యాన్ని ఏడు వికెట్ల నష్టపోయి 8.5ఓవర్లలో పూర్తి చేసింది. జట్టులోని దిలీప్ 27 పరుగులు చేయగా, కృష్ణవేణి కళాశాల బౌలర్లు రాజేష్, నవీన్‌లు రెండువికెట్లు తీశారు. మూడు వికెట్లు తీసిన కేహెచ్ఐటీ బౌలర్ చారీపవన్ మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు.

ఆర్‌వీఆర్‌జేసీ గెలుపు..



2వ మ్యాచ్‌లో విజయం సాధించిన ఆర్‌వీఆర్‌జేసీ జట్టు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ నిఖిల్ సాయి

రెండో మ్యాచ్‌లో ఆర్‌వీఆర్ జేసీ కళాశాల– తిరుమల ఇంజినీరింగ్ కళాశాల జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచిన ఆర్‌వీఆర్‌జేసీ జట్టు బౌలింగ్ తీసుకుంది. బ్యాటింగ్‌కు దిగిన తిరుమల ఇంజినీరింగ్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో ఏడు వికెట్లు నష్టపోయి 85 పరుగులు చేసింది. జట్టులోని ప్రియతమ్ అత్యధికంగా 32 పరుగులు చేశాడు. ఆర్‌వీఆర్‌జేసీ బౌలర్ సత్య రెండు వికెట్లు సాధించాడు. అనంతరం బ్యాటింగ్ దిగిన ఆర్‌వీఆర్‌జేసీ జట్టు 8 ఓవర్లలో నాలుగు వికెట్లు నష్టపోయి లక్ష్యాన్ని ఛేదించింది. జట్టులోని నిఖిల్‌సాయి–28, శివాజీ–17 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. తిరుమల కళాశాల బౌలర్ హేమంత్ రెండు వికెట్లు తీశాడు. అత్యధికంగా పరుగులు చేసి ఆర్‌వీఆర్‌జేసీ బ్యాట్స్‌మెన్ నిఖిల్ సాయికు మ్యాన్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు అందజేశారు.

ఎన్‌ఈసీ బౌలర్ల విజృంభణ...



3వ మ్యాచ్‌లో విజయం సాధించిన ఎన్‌ఈసీ కళాశాల జట్టు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ భార్గవ్

మూడో మ్యాచ్ నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల(ఎన్‌ఈసీ)– ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి ఎన్‌ఈసీ కళాశాల జట్టు బౌలింగ్ తీసుకుంది. ఎన్‌ఈసీ బౌలర్లు తమ ప్రతిభ చూపడంతో ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో ఏడు వికెట్లు నష్టపోయి 42 పరుగులు చేసింది. జట్టులోని పవన్ అత్యధికంగా ఎనిమిది పరుగులు చేశాడు. ఎన్‌ఈసీ బౌలర్ భార్గవ్ రెండు ఓవర్లలో ఐదు పరుగులు ఇచ్చి మూడు కీలక వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎన్‌ఈసీ జట్టు నిర్ణీత 43 పరుగుల లక్ష్యాన్ని 3.5 ఓవర్లలో మూడు వికెట్లు నష్టపోయి గెలుపొందింది. ఈశ్వర్ కళాశాల జట్టులోని నాగార్జున తొలి ఓవర్లలోనే రెండు వికెట్లు తీసినా తరువాత బౌలర్లు రాణించకపోవడంతో విజయం ఎన్‌ఈసీ కళాశాలను వరించింది. మూడు వికెట్లు తీసిన ఎన్‌ఈసీ బౌలర్ భార్గవ్ మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అందుకున్నాడు.

ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్
- ఏర్పాట్లును పరిశీలించిన ఎమ్మెల్సీ
- తలశిల రఘురాం



జూనియర్ కళాశాలలో హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న తలశిల, పీఆర్కే, బొల్లా

వినుకొండ(నూజెండ్ల): జగనన్న చేదోడు 4వ విడత కార్యక్రమాన్ని ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పేర్కొన్నారు. ఏర్పాట్లను ముఖ్యమంత్రి ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ప్రభుత్వ చీఫ్ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నరసరావుపేట, వినుకొండ ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడుతో కలసి కలెక్టర్ శనివారం పరిశీలించారు. వెల్లటూరు రోడ్డులోని బొల్లా బ్రహ్మనాయుడు ఎస్టేట్ వద్ద భారీ బహిరంగ సభా స్థలంతో పాటు హెలిప్యాడ్ పనులను పరిశీలించారు. అనంతరం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, ఎస్పీ రవిశంకర్ రెడ్డి, జిల్లా ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సభకు భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్, ఇతర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పల్నాడు ప్రాంతం వినుకొండలో ముఖ్యమంత్రి జగనన్న చేదోడు పథకం 4వ విడత ప్రారంభించడం ఆనందంగా ఉందని, జిల్లా వ్యాప్తంగా వేలాది సంఖ్యలో కార్యకర్తలు తరలిరానున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనాకాలంలో 95 శాతం హామీలను అమలు చేశారని, కరోనా కష్టకాలాన్ని కూడా అధిగమించి అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాల గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నట్లు చెప్పారు. టీడీపీ అనుకూల పచ్చమీడియా ముఖ్యమంత్రి పరిపాలనపై చేస్తున్న అసత్యప్రచారాలను ఆయన ఖండించారు.

మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి

డీఆర్‌డీఏ పీడీ భూక్యా బాలునాయక్



మాట్లాడుతున్న జిల్లా పీడీ బాలునాయక్

బొల్లాపల్లి: డ్వాక్రా సంఘాలు ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని డీఆర్‌డీఏ, వైఎస్సార్ క్రాంతిపథం పల్నాడు జిల్లా పీడీ భూక్యా బాలునాయక్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సమాఖ్య సంఘాల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ పొదుపు సంఘాల ఆధ్వర్యంలో వివిధ రకాల వస్తువు ఉత్పత్తులు, పిండి మర, వ్యాపారాలు నిర్వహించుకునేందుకు రుణాలు అందజేస్తామని, వీటిని సద్వినియోగపరచుకోవాలన్నారు. జగనన్న పాల వెల్లువలో భాగంగా పాడి గేదెలు మహిళా రైతులకు అందజేయనున్నట్లు చెప్పారు. గొర్రెలు, మేకలు పెంపకందారులకు యూనిట్స్ పశుపోషణలో భాగంగా అందజేస్తామని తెలిపారు. మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని సూచించారు. జగనన్న చేదోడులో భాగంగా బొల్లాపల్లి మండలంలో 3వ విడతలో 106 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. చేదోడు 3వ విడత పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గ కేంద్రమైన వినుకొండలో సోమవారం లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ బత్తి రాములు, ఐబీడీపీఎల్ డి.శ్రీలక్ష్మి, ఇన్‌చార్జి ఎంపీడీఓ టి.పార్వతి, వైస్ ఎంపీపీ పి.మరియమ్మ, ఏపీఎం సత్యానందం, ఆర్.కృష్ణానాయక్, బి.గురవయ్య, బి. కాంతానాయక్ పాల్గొన్నారు.

ఈసీఓ టూరిజం సెంటర్‌గా అభివృద్ధి

అటవీశాఖ జిల్లా అధికారి రామచంద్రరావు

వినుకొండ(నూజెండ్ల): రేంజ్ పరిధిలోని సంజీవకొండ, మన్నేపల్లి తండా దేవాలయాలను రూ.2కోట్ల నిధులతో ఈసీఓ టూరిజం సెంటర్‌గా అభివృద్ధి చేయనున్నట్లు అటవీశాఖ జిల్లా అధికారి రామచంద్రరావు తెలిపారు. స్థానిక అటవీశాఖ వినుకొండ రేంజ్ కార్యాలయంలో ఫారెస్ట్ ప్రొటెక్షన్‌పై సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భద్రుపాలెం, కోటప్పకొండ నర్సరీలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. 2022-23 సంవత్సరాల్లో వినుకొండ రేంజ్ పరిధిలో జరిగిన పనులపై వివరించారు. ఫారెస్ట్ ప్రొటెక్షన్ జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ డివిజన్ అధికారి మూరుతీప్రసాద్, గుంటూరు జిల్లా డివిజన్ అధికారి హరి, వినుకొండ రేంజ్ అధికారి సయ్యద్ హుసేన్ పాల్గొన్నారు.

ఫెయిల్యూర్ యాత్రగా మిగులుతుంది

ఎమ్మెల్సీ డొక్కా, ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌నాయుడు చేపట్టిన పాదయాత్ర చరిత్రలో ఫెయిల్యూర్ పాదయాత్రగా మిగిలిపోతుందని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. లోకేష్ చేపట్టిన పాదయాత్రపై శనివారం వారిద్దరూ సత్తెనపల్లి రోడ్డులోని డీఎస్‌ఏ స్టేడియంలో మీడియాతో మాట్లాడారు. డొక్కా మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టి సంక్షేమ పథకాలు, తీసుకుంటున్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. రైతుభరోసా కేంద్రాలు రైతుల అవసరాలను తీరుస్తుండగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు కావాల్సిన విధంగా సంతృప్తికర స్థాయిలో సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని వివరించారు. ఈ పాదయాత్ర వృథాప్రయాస అన్నారు. డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ పాదయాత్ర చేసిన వారందరూ ముఖ్యమంత్రులు అవుతున్నారనే ఉద్దేశ్యంతో తన కుమారుడిని ముఖ్యమంత్రి చేయాలనే దుగ్ధతో చంద్రబాబునాయుడు లోకేష్‌తో చేయిస్తున్నాడన్నారు. అయితే లోకేష్ మాటతీరు, వ్యవహారశైలి చూస్తుంటే ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

మాదకద్రవ్యాలు విక్రయిస్తే చర్యలు

జిల్లా కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట: బాలలు నివాసం ఉండే, చదువుకునే ప్రాంతాల్లోని మెడికల్, కిరాణా షాపుల్లో మాదక ద్రవ్యాల విక్రయాలను నిషేధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో బాలల్లో మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిరోధంపై ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక అమలు కోసం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. పాఠశాలలు, కళాశాలలు ప్రాంతాల్లో ఉన్న మెడికల్, కిరణా షాపుల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆయా హెడ్‌మాస్టర్లు సమీపంలోని వ్యాపారులతో చర్చించి బాలలకు మాదకద్రవ్యాల విక్రయాలపై ఉన్న నిషేధాలను తెలియచేయాలన్నారు. మాదక ద్రవ్యాలు విక్రయించే షాపులను గుర్తించి వెంటనే మూసేయించాల్సిందిగా ఆదేశించారు. కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు స్త్రీ శిశుసంక్షేమశాఖ జిల్లా డైరెక్టర్ బి.అరుణను నోడల్ అధికారిగా నియమించారు. చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి బి.విజయకుమార్, జిల్లా వైద్యాధికారి జి.శోభారాణి, జిల్లా విద్యాధికారి ఎం.వెంకటప్పయ్య పాల్గొన్నారు.

పంచలోహ విగ్రహాలు అప్పగింత

గురజాల: చోరీకి గురైన పంచలోహ విగ్రహాలను పోలీసులు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులకు శుక్రవారం రాత్రి అప్పగించారు. వివరాలు.. పట్టణంలోని సీతారామ స్వామి దేవాలయంలో 2016లో పంచలోహ విగ్రహాలు చోరీకి గురయ్యాయి. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించారు. నిందితుడు తెలిపిన సమాచారం మేరకు పంచలోహ విగ్రహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కోర్టు ఉత్తర్వుల మేరకు ఎస్‌హెచ్‌ఓ కె.ప్రభాకర్ ఆదేశాల మేరకు ఎస్‌ఐ బి.అనంత కృష్ణ ఆధ్వర్యంలో దేవదాయ ధర్మదాయ శాఖ కార్యనిర్వహణాధికారి సురేష్ గణపతికి అప్పగించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కందుల సాంబశివరావు పాల్గొన్నారు.